క్లుప్తంగా

నేడు ఉర్సు వేడుకలు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం రామయ్యబౌలీ హజ్రత్ షేక్ రఫీయొద్దీన్‌షా ఖాద్రీ దర్గా ఉర్సు వేడుకలను సోమవారం నిర్వహిస్తున్నట్లు ముతవల్లీ షైక్ సైఫోద్దీన్ ఖాద్రీ వెల్లడించారు. గంథోత్సవం, ధార్మిక సదస్సు ఉంటుందని వివరించారు. ముఖ్యఅతిథులుగా హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ రఫీయొద్దీన్ హుస్సేని, మహ్మద్ మహమూద్ హుస్సేని, మహ్మద్ అబ్దుల్ మొయిజ్, అబ్దుల్ మొహిమిన్, రిజ్వాన్‌పాష ఖాద్రీ, ఇఫ్తేకార్, కర్నూల్‌కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని, కర్నాటక గోగి షరీఫ్‌కు చెందిన సయ్యద్ షా చందా హుస్సేని తదితర ధార్మిక వేత్తలు హాజరై సందేశాలు ఇస్తారని తెలిపారు.

పోటీల్లో ప్రతిభచాటిన మహిళ



మహమ్మదాబాద్: సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన 10కేఎం ఆఫ్ మారథాన్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సరస్వతి ప్రతిభ చాటి 6వ స్థానంలో నిలిచింది. నిర్వాహకులు ఆమెకు ప్రశంసాపత్రం, మెడల్ అందజేశారు. మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ పోటీల్లో దాదాపు 4 వేల మంది పాల్గొన్నట్లు ఆమె వివరించారు.

కళ్ల కలక రాకుండా జాగ్రత్తపడాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: విద్యార్థులు కళ్ల కలక రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాలమూరు అభివృద్ధి ఫోరం నాయకులు మున్నూరు రవి సూచించారు. పట్టణంలోని సాందీపని ఆవాసంలో ఆదివారం ఐ డ్రాప్స్, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఫోరం ప్రధానకార్యదర్శి మైత్రి యాదయ్య, మూసంగి వెంకటేశ్, ఆంజనేయప్రసాద్ యాదవ్, పటేల్ రాకేశ్, బాలగోపి, రోహిత్‌రెడ్డి, టంకర రాజు, వివేక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మిడ్జిల్: మండల కేంద్రానికి చెందిన కావలి జంగయ్య, తుప్పుడా బాల్‌రాజ్ ఆదివారం మృతి చెందడంతో బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరఫున రూ.8 వేల నగదు చొప్పున అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు అనిరుధ్‌రెడ్డి తరుపున రూ. 9 వేల నగదు చొప్పున అందజేశారు. ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీ గౌస్, నాయకులు తదితరులు ఉన్నారు.

అడ్డాకుల: కందూర్‌కి చెందిన మాల బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం బీజేపీ జిల్లాఅధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. బాలమ్మకు నివాళులర్పించారు. సర్పంచ్ శంకర్, రాములు, జంగయ్య, మహేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

'కూలీ పోరాటం' కరపత్రాల విడుదల



మహబూబ్‌నగర్ న్యూటౌన్: వ్యవసాయ కూలీలకు రోజు కూలి రూ.600లు ఇవ్వాలని రైతు సంఘం నాయకులు ఎ.రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కూలీ పోరాటం కరపత్రాలను విడుదల చేశారు. 2016లో తీసుకొచ్చిన వేతన జీఓను సవరించి కనీస వేతనాలను నిర్ణయించాలని అన్నారు. రెవెన్యూ, లేబర్ డిపార్ట్‌మెంట్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.జగన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ఖాయం

కోయిల్‌కొండ: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు మహేందర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఎస్టీసెల్ అధ్యక్షుడిగా ఆయన ఎంపిక కావడంపై సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కన్వీనర్ రవినాయక్ మంగ్యానాయక్, రాము నాయక్, విఠల్, రఘునాథ్, థావుర్యానాయక్ పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత జయశంకర్



జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న జెడ్పీ ఉద్యోగులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధనకు జెడ్పీ డిప్యూటీ సీఈఓ మొగులప్ప అన్నారు. ఆదివారం స్థానిక జెడ్పీ హాల్‌లో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జయశంకర్ స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. సూపరింటెండెంట్లు విజయ్‌కుమార్, ఆనంద్, శ్రీహరి, అశోక్, సత్యం, జంగీర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

విద్యుత్‌భవన్‌లో..

జయశంకర్ గొప్ప దార్శనికుడని డీఈటీ చంద్రమౌళి అన్నారు. విద్యుత్‌భవన్లో ఉద్యోగులు జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈఈఓ గంగాధర్, ఏఈ రమేష్, వెంకటేష్, విజయ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

పీఆర్‌టీయూ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి రఘురాంరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

రాజాపూర్: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ భరత్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ మున్నీ, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, రైతు బంధు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, ఎంపీఓ అనురాధ, ఆర్‌ఐ రామాంజనేయులు, కిషన్ రావు, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలో పలు సంఘాలు, కార్యాలయాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, సంస్కార భారతి సభ్యుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

గండేడ్: మండల పరిషత్ కార్యాలయంలో వేడుకల్లో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీఈఓ శంకర్ నాయక్, వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఏపీఓ హరిశ్చంద్రుడు, సర్పంచ్ చంద్రకళ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కేసీ నర్సింహులు, ఇన్‌చార్జ్ ఏఎంసీ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కట్టా రవికిషన్ రెడ్డి, షబ్బీర్‌అహ్మద్, బీఆర్‌ఎస్ నాయకుడు జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో గిర్దావర్ చైతన్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: ఎంపీపీ శశికళ, విశ్వకర్మ సంఘం నాయకులు శ్రీనివాసచారి, లక్ష్మణ్‌చారి, ప్రవీణ్‌కుమార్, రాజుచారి, శేఖర్ తదితరులు మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేటలో..



మిడ్జిల్‌లో..



రాజాపూర్‌లో..

యాదవులు రాజకీయంగా ఎదగాలి



అడ్డాకుల: యాదవుల రాజకీయంగా ఎదగాల్సిన అవసరముందని, ఆర్థికంగానూ ఎదగాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ పాఠశాలలో ఆదివారం యాదవుల మండల ఆత్మీయ సమ్మేళనాన్ని మాజీ ఎంపీటీసీ భీమన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రీకృష్ణ యాదవ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భీమన్నయాదవ్, ఉపాధ్యక్షులుగా కనకయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు యాదవ్(శాఖాపూర్), కోశాధికారిగా జగదీష్(కాటవరం), యువజన సంఘం అధ్యక్షుడిగా శ్రీధర్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా చందు యాదవ్, తిరుతయ్య యాదవ్‌ల ఎన్నుకున్నారు.

బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా సీనియర్ మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఫౌండర్ జి.కృష్ణయ్య చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెరుగుతుందన్నారు. పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు వివరించారు. పీవీ రఘుపతి, ఖాజామైనద్దీన్, రామాంజనేయులు, మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వెన్నాచేడ్ వాసికి అవార్డు

గండేడ్: వెన్నాచేడ్‌కు చెందిన మఠం జగదీశ్‌కి స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్డు లభించింది. లలిత కళ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేంద్రవాడ వెంకటేశ్వరరావు చేతులమీదుగా ఈ అవార్డును ఆదివారం హరిహర కళాభవన్‌లో ఆయన అందుకున్నారు. దీంతో పాటు వీరశైవ పురోహిత వైభవ సామ్రాట్ బిరుదు కూడా పొందారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర: కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన కొండన్నకు రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. ఈ మేరకు హైదరాబాద్‌లో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ కాపీని ఆదివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. సర్పంచ్ శివరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధారభూత విషయాలను జోడించి బోధన



జడ్చర్ల టౌన్: సరస్వతి శిశుమందిరాల్లో ఇకపై ఆధారభూత విషయాలను జోడించి బోధన చేయనున్నట్లు పాలమూరు విభాగ్ ఉపాధ్యక్షుడు మద్ది అనంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాదేపల్లి సరస్వతి శిశుమందరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆధార భూత విషయాలతో బోధన చేయటం వల్ల విద్యార్థుల్లో విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. అధ్యక్షురాలు చిగుళ్లపల్లి పద్మలీల, కార్యదర్శి నోముల కృష్ణయ్య, కోశాధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని దుప్పల్లి జెడ్పీ హెచ్‌ఎస్‌లో 1998లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 22మంది ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25ఏళ్లు పూర్తయినందున మహబూబ్‌నగర్ పట్టణ శివారులోని కేసీఆర్ అర్బన్ ఎకో పార్కులో కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో సమత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హద్దులు లేనిదే స్నేహం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఎల్లలు, హద్దులు లేనిదే స్నేహమని కార్తికేయ యువజన సంఘం అధ్యక్షుడు కుంచంశ్రీధర్ అన్నారు. ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్, సందీప్, షఫీ, వాజీద్, శివ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్నేహానికి మించింది జీవితంలో ఏమి లేదని తెలంగాణ హైర్ వేహికిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్ అన్నారు. సంఘం కార్యాలయంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి నరేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీఐకి ఘనసన్మానం



మహబూబ్‌నగర్ రూరల్: భూత్పూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణను పాతపాలమూర్ అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు కలిసి ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా గతంలో మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఎస్‌ఐగా పనిచేస్తున్న సమయంలో ఆయన పాతపాలమూరు హరిజనవాడపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ ఎస్.శ్రీనివాసులు, యువజన సంఘం సభ్యులు పాతూరి రమేష్, పి.యాదయ్య, చిన్నయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

గద్దర్ మరణం తీరనిలోటు



గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజా గాయకుడు గద్దర్ మరణం పీడితవర్గాలకు తీరనిలోటు అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిరుపేదలు, పీడితవర్గాల కోసం గద్దర్ తన ఆట, పాటలతో నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. గద్దర్‌తో కలిసి ఉమ్మడి జిల్లాలో జరిగిన పలు పోరాటాల్లో తాను పాల్గొన్నట్లు పేర్కొన్నారు. కలిసి పనిచేసిన జ్ఞాపకాలను మరిచిపోలేమని వివరించారు.

జడ్చర్ల టౌన్: ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతిపట్ల జడ్చర్లలోని ప్రజాసంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఫోరంఫర్‌బెటర్ సొసైటి అధ్యక్షుడు పెద్ది బాలకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి. శివకుమార్ నాయకులు గద్దర్‌కు నివాళి అర్పించారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని డీటీఎఫ్ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ శాఖ తరపున జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రజల తరపున మాట్లాడే ఉద్యమ కెరటం నేల రాలిందని పాలమూర్ అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు మున్నూర్‌రవి అన్నారు. గద్దర్‌మృతి తీరనిలోటన్నారు. తెలంగాణ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మైత్రియాదయ్య, జంబులయ్య, చెన్నయ్య, రాజన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుయాదవ్ నివాళి అర్పించారు.

వేధిస్తున్నాడని ఫిర్యాదు

చిన్నచింతకుంట: మండలంలోని ఓ గ్రామంలో ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఓ వివాహిత ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిత్యం తనను అసభ్యకర పదజాలంతో మానసికంగా హింసిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

చిరుతదాడిలో గొర్రె మృతి

గండేడ్: చిరుతదాడిలో గొర్రె మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొండాపూర్‌కు చెందిన గొల్ల శ్రీను ఆదివారం తన గొర్రెలను మేపడానికి సమీపంలో ఉన్న అడవికి వెళ్లాడు. తాను మరోవైపు ఉండగా ఇంకోవైపు గొర్రెలు మేస్తున్నాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో ఓ గొర్రెపై చిరుత దాడి చేసింది. కుక్కలు విపరీతంగా అరవడంతో కొద్ది దూరం లాక్కెల్లి వదిలేసిందని శ్రీను తెలిపారు. కాగా గొర్రె అప్పటికే మృతిచెందిదని వివరించారు. వెంటనే భయంతో అక్కడి నుంచి మిగతా గొర్రెలను తీసుకని వచ్చేశాడు. కాగా అయిదు రోజుల క్రితం మరో గొర్రెల కాపరి మేకపైనా చిరుత దాడిచేసినట్లు స్థానికులు చెబుతున్నారు. గొర్రెల కాపరులు, రైతులు అడవికి వెళ్లడానికి జంకుతున్నారని అంటున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



వెన్నాచేడ్‌లో గొర్రెలతో లబ్ధిదారులు

గండేడ్: ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మండల పశువైద్యాధికారి రాంప్రసాద్ పేర్కొన్నారు. వెన్నాచేడ్‌లో ఆదివారం గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొత్తం ఆరు యూనిట్లు మంజూరు అయినట్లు వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ జేవీఓ మంగమ్మతో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీగా ఏవీఆర్ కాలనీ



కేసీఆర్ చిత్ర పటానికి పాలభిషేకం చేస్తున్న గిరిజనులు

భూత్పూర్: మండలంలోని భట్టుపల్లికి అనుబంధంగా ఉన్న ఏవీఆర్ కాలనీ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైంది. ఈ మేరకు అసెంబ్లీలో గెజిట్ చేసినట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఫోన్‌లో సమాచారం ఇచ్చినట్లు భట్టుపల్లి సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. ఆదివారం టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు. ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి



మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ నర్సింహులు అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన కింగ్‌షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులను ఆదివారం అభినందించి సన్మానించారు. క్లబ్ ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ, సభ్యులు రఫీక్ పటేల్, అబ్దుల్ జకీ, లక్ష్మణ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవుమృతి

గండేడ్: విద్యుత్‌షాక్‌తో ఆవు మృతిచెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కప్లాపూర్‌కు చెందిన మాలెకాడి గోపాల్ తన పశువులను ఎప్పటిలాగే శనివారం సాయంత్రం కూడా పొలం వద్ద పాకలో కట్టేసి ఇంటికి వచ్చాడు. ఆదివారం ఉదయం పాలు పిండడం కోసం వెళ్లి చూడగా ఆవు కనిపించలేదు. దీంతో చుట్టూ పక్కల పొలాల్లో వెతకగా పక్కనే ఉన్న ఓ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్‌షాక్‌తో మృతిచెందినట్లు గుర్తించారు. ఆవు విలువ రూ.70 వేల వరకు ఉంటుందని, జీవనాధారం కోల్పోయిన తనను ఆదుకోవాలని కోరారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

జడ్చర్ల టౌన్: సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ (కులవివక్ష పోరాట సమితి) జిల్లా అధ్యక్షుడు పరశురాం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రెండు నెలలు కావస్తున్నా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు ఇవ్వలేదన్నారు. హాస్టళ్లలో పారిశుధ్యంపై ఎవరూ శ్రద్ధ చూపడం లేదని పేర్కొన్నారు. కేవీపీఎస్ నాయకులు నాగరాజు, శంకర్ పాల్గొన్నారు.

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలుర సంక్షేమ హాస్టళ్లను ఆదివారం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ప్రసాద్, శ్రీకాంత్, వెంకట్రాములు తదితరులు ఉన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన ప్రముఖ కవులు వనపట్ల సుబ్బయ్య రచించిన 'బహుజన బావుటా జ్యోతిరావుపూలే', డాక్టర్ దామెర్ల రాములు రచించిన 'నేను సావిత్రీబాయి పూలేను మాట్లాడుతున్నాను' పుస్తకాలను ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవులు కె.లక్ష్మణ్‌గౌడ్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, బోల యాదయ్య, వెంకటయ్యగౌడ్, శివశంకర్ సాని, రాఘవేందర్, మహేష్ పాల్గొన్నారు.

సోయం బాపురావుపై చర్యలు తీసుకోవాలి



జడ్చర్ల టౌన్: గిరిజనుల ఐక్యతను భంగపరిచే ప్రయత్నాలను సహించేది లేదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం. ధర్మనాయక్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన గిరిజన సంఘం ముఖ్యుల సమావేశంలో మాట్లాడారు. బీజేపి ఎంపీ బాపురావు లంబాడీలను గిరిజన జాబితా నుంచి తొలగించాలని అనుచిత వాఖ్యలు చేయటాన్ని తప్పుపట్టారు. వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం గిరిజనులకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాలపై పోరాడకుండా పక్కదారి పట్టించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. గిరిజన తెగల మధ్య ఘర్షణలు జరిగితే బీజేపీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్, నాయకులు జగన్, నరహరిలు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి



మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఆల్ ట్రేడ్ యునియన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్న మహాధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సమావేశమయ్యారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నల్లవెల్లి కురుమూర్తి, రాములు యాదవ్, రామ్మోహన్, వెంకటేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చారిత్రాత్మకమైన రోజు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేసినందుకు సంతోషంగా ఉందని, ఇది ఆర్టీసీ కార్మికులకు చారిత్రాత్మకమైన రోజు అని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సాహంగా జిల్లాస్థాయి చెస్ టోర్నీ



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రేష్ఠస్కూల్‌లో ఆదివారం జిల్లాస్థాయి చెస్ టోర్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా టోర్నీలో 105 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-7, అండర్-11, అండర్-19 విభాగాలకు బాల, బాలికలకు పోటీలు నిర్వహించారు. టోర్నీలో మొత్తం ఐదు రౌండ్లు నిర్వహించగా 12 మంది క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు ఆనంద్‌బాబు, హేమంత్‌కుమార్ తెలిపారు. టోర్నీలో గెలుపొందిన విన్నర్, రన్నరప్‌లకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో శివకుమార్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మెనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



భూత్పూర్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాల గురించి గ్రామాలల్లో గడపగడపకు వెళ్లి వివరించాలని డీసీసీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసుదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపాలిటలోని 1,2 వార్డులకు చెందిన యువకులకు కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భూత్పూర్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌కుమార్, మండల మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.